Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

PART IV-A EXTRAORDINARY

PUBLISHED BY AUTHORITY

No. 23] AMARAVATI, FRIDAY, 24th MARCH, 2023.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 24th March, 2023.

## L. A. Bill No. 23 of 2023

A BILL TO AMEND THE ANDHRA PRADESH WOMEN'S COMMISSION ACT, 1998.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy-fourth Year of the Republic of India as follows: -

1. (1) This Act may be called the Andhra Pradesh Women's Commission (Amendment) Act, 2023. *Short Title and Commencement.*

(2) It shall come into force on such date as the Government may, by notification in the Official Gazette, appoint.

2. In the Andhra Pradesh Women's Commission Act, 1998, in section 6, in sub-section (1), for the words "five years.", the words "two years and which may further be extended for a maximum period of two years." shall be substituted. *Amendment of section 6.* *Act No. 9 of 1998.*

## STATEMENT OF OBJECTS AND REASONS

According to section 6 (1) of the Andhra Pradesh Women's Commission Act, 1998 governs the term of office of the members of the said Commission.

Certain NGOs working for the welfare of Women in the State, in their representations have stated that the tenure of various nominated posts of Chairmen, Members of the different Commissions of the state viz., Scheduled Caste Commission, Scheduled Tribes Commission, Minorities Welfare Commission, Backward Classes Commission etc., has been two years only, whereas the term of the nominated posts of Chairperson and members of AP Women's Commission is five years.

It was therefore requested that to provide opportunity to more number of women in the Society, the term of the nominated posts of Chairperson and members of AP Women's Commission may be reduced to two years in place of the existing five years.

Accordingly, Government have decided to amend the Andhra Pradesh Women's Commission Act, 1998 to reduce the term of office of the Chairperson and members of AP Women's Commission to two years from the existing five years.

This Bill seeks to give effect to the above decisions.

**Smt. K.V. USHA SHRICHARAN,**
MINISTER FOR WOMEN, CHILDREN,
DIFFERENTLY ABLED AND
SENIOR CITIZENS WELFARE.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1(2) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure

**Smt. K.V. USHA SHRICHARAN,**
MINISTER FOR WOMEN, CHILDREN,
DIFFERENTLY ABLED AND
SENIOR CITIZENS WELFARE.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Women's commission (Amendment) Bill, 2023, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**Smt. K.V. USHA SHRICHARAN,**
MINISTER FOR WOMEN, CHILDREN,
DIFFERENTLY ABLED AND
SENIOR CITIZENS WELFARE.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2023, మార్చి నెల, 24వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2023లోని 23వ శాసనసభ బిల్లు

ఆంధ్రప్రదేశ్ మహిళా కమీషను చట్టము, 1998ని సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ మహిళా కమీషను (సవరణ) చట్టము, 2023 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది ప్రభుత్వము, అధికారిక గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

2. ఆంధ్రప్రదేశ్ మహిళా కమీషను చట్టము, 1998లోని 6వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (1)లో "ఐదు సంవత్సరములు" అను పదములకు బదులుగా "రెండు సంవత్సరములు మరియు రెండు సంవత్సరముల గరిష్ట కాలావధి కొరకు ఇంకనూ విస్తరించనగును" అను పదములను ఉంచవలెను. 6వ పరిచ్ఛేదమునకు సవరణ. 1998లోని 9వ చట్టము.

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ మహిళా కమీషను చట్టము, 1998లోని 6(1) పరిచ్ఛేదము ప్రకారము సదరు కమీషను సభ్యుల పదవీ కాలమును నిబంధిస్తున్నది.

రాష్ట్రంలోని వివిధ కమీషనులు అంటే, అనుసూచిత కులముల కమీషను, అనుసూచిత జనజాతుల కమీషను, అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ కమీషను, వెనుకబడిన తరగతుల కమీషను మొదలగు వాటికి నామనిర్దేశం చేయబడిన వివిధ ఛైర్మన్‌లు, సభ్యుల పదవుల పదవీకాలము రెండు సంవత్సరములు మాత్రమే ఉండగా, ఆంధ్రప్రదేశ్ మహిళా కమీషనుకు నామనిర్దేశం చేయబడిన ఛైర్‌పర్సన్ మరియు సభ్యుల పదవుల పదవీకాలము ఐదు సంవత్సరములుగా ఉన్నదని రాష్ట్రంలో మహిళల సంక్షేమం కోసం పని చేస్తున్న కొన్ని ఎన్‌జిఓలు తమ విజ్ఞాపనలలో తెలిపాయి.

సమాజములో ఉన్న ఎక్కువ మంది మహిళలకు అవకాశం కల్పించడానికిగాను, ఆంధ్రప్రదేశ్ మహిళా కమీషనుకు నామనిర్దేశం చేయు ఛైర్‌పర్సన్ మరియు సభ్యుల పదవీకాలాన్ని ప్రస్తుతమున్న ఐదు సంవత్సరములకు బదులుగా రెండు సంవత్సరములకు తగ్గించవలెనని కోరడమైనది.

ఆంధ్రప్రదేశ్ మహిళా కమీషను ఛైర్‌పర్సన్ మరియు సభ్యుల యొక్క పదవీకాలాన్ని ప్రస్తుతమున్న ఐదు సంవత్సరముల నుండి రెండు సంవత్సరములకు తగ్గించడానికి ఆంధ్రప్రదేశ్ మహిళా కమీషను చట్టము, 1998ని తదనుసారంగా సవరించవలెనని ప్రభుత్వము నిర్ణయించినది.

ఈ బిల్లు పై నిర్ణయాలను అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

కె.వి. ఉష శ్రీచరణ్

మహిళల, బాలల, వికలాంగుల మరియు

వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1(2)లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినదే. దానిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అది శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినది.

కె.వి. ఉష శ్రీచరణ్
మహిళల, బాలల, వికలాంగుల మరియు
వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి.

<u>ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.</u>

ఆంధ్రప్రదేశ్ మహిళా కమీషను (సవరణ) బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

కె.వి. ఉష శ్రీచరణ్
మహిళల, బాలల, వికలాంగుల మరియు
వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి.

పి. బాలకృష్ణమాచార్యులు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.